క్లుప్తంగా

సీపీఆర్ విధానంపై అవగాహన

బీబీనగర్: మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య బృందం ఆధ్వర్యంలో మంగళవారం సీపీఆర్ విధానంపై అంగన్‌వాడీ కార్యకర్తలు, ఐకేపీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, ఎంపీడీఓ శ్రీవాణి, వైద్యాధికారి యాదగిరి, కాటంరాజు, అశ్విన్‌కుమార్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

భువనగిరి : మండలంలోని గౌస్‌నగర్‌కు చెందిన పాశం రాంరెడ్డితో పాటు పలువురు నాయకులు మంగళవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, మండల అధ్యక్షుడు పాండు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ కార్యవర్గానికి సన్మానం

మోత్కూరు : ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్‌గా ఎన్నికైన డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహ రెడ్డితో పాటు డైరెక్టర్లుగా ఎన్నికైన కె.ప్రభాకర్‌రెడ్డి, ఎస్.ఎన్.చారి, పన్నాల శ్రీనివాస్‌రెడ్డిలను మంగళవారం అడ్డగూడూరు మండల గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు సాయిబాబా, ప్రధాన కార్యదర్శి బి.ధనుంజయ్య, గణేష్, వామనాచారి పాల్గొన్నారు.

ఎస్‌ఐ శ్రీకాంత్ రెడ్డికి ..

మోత్కూరు : మోత్కూరు ఎస్‌ఐగా బాధ్యతలు స్వీకరించిన ఏమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డిని మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, అవిశెట్టి అవిలుమల్లు, మల్లారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వెంకన్న, శ్రీనివాస్, నర్సింహ, అంజయ్య, కిరణ్, రమేష్, రవి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలని వినతి

ఆత్మకూరు(ఎం): గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరుతూ పోతిరెడ్డిపల్లి సర్పంచ్ గనగాని మాధవి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు జక్క మల్లారెడ్డి, మల్లేశం గౌడ్ పాల్గొన్నారు.

నగదు బదిలీ చేయాలని..

యాదగిరిగుట్ట: గొర్రెల పంపిణీ పథకంలో నగదు బదిలీ చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ గొర్రెలు, మేకల పెంపకదారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు మంగళవారం ప్రభుత్వ విప్ గొంగిడి సునితామహేందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు నర్సింహ, శ్రీశైలం, బాలనర్సయ్య, చంద్రయ్య, రాజలింగం పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

యాదగిరిగుట్ట: మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని యాదగిరిగుట్ట ట్రాఫిక్ సీఐ శివశంకర్‌గౌడ్ హెచ్చరించారు. పట్టణంలో మంగళవారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సైలు లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, రాజు, శివకుమార్, మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

'ఇంటింటికీ సీపీఐ' వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ఆలేరురూరల్ : ఈ నెల 14 నుంచి నిర్వహించనున్న ఇంటింటికీ సీపీఐ కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను మంగళవారం ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ అయిలి సత్తయ్య, ఆంజనేయులు, పూలమ్మ, నాగమణి, బొడ్డు ఆంజనేయులు, శ్రీనివాస్, ఉప్పలయ్య, అలిమ బేగం పాల్గొన్నారు.

మోటకొండూర్: ఈ నెల 14 నుంచి నిర్వహించనున్న ఇంటింటికీ సీపీఐ కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి మాణిక్యం, బాలరాజు, పాండు, మల్లేష్, యాదయ్య, అశోక్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో ఇంటింటికీ సీపీఐ కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను మంగళవారం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉప్పల ముత్యాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి జల్లి రాములు, జక్క దయాకర్‌రెడ్డి, మారుపాక వెంకటేషం, సుల్తాన్ పురుషోత్తం పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ అండ్ ఫేర్వెల్ డే

భువనగిరి : పట్టణంలోని జాగృతి డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన విద్యార్థులు మంగళవారం ఫ్రెషర్స్ అండ్ ఫేర్వెల్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సూర్యనారాయణరెడ్డి, కళాశాల చైర్మన్ బాలకృష్ణారెడ్డి, కరస్పాండెంట్ మల్లేశం, వైస్ ప్రిన్సిపల్ మణిపాల్ రెడ్డి, నవీన్, అధ్యాపకులు బాలేశ్వర్, ఎల్మారెడ్డి, శ్రీధర్, బస్వారాజ్, ఉపేందర్‌రెడ్డి, ఆనంద్, వేణురెడ్డి, సుధా పాల్గొన్నారు.



నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

మహనీయుడు జ్యోతిరావ్ పూలే

భువనగిరిటౌన్ : మహాత్మా జ్యోతిరావ్ పూలే మహనీయుడని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. పట్టణంలో పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. జగదేవ్‌పూర్ చౌరస్తా లోని పూలే విగ్రహానికి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, కలెక్టర్ పమేలా సత్పతి, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ దీపక్‌తివారీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిలతో కలిసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ వెంకట్‌రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారి యాదయ్య, జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్‌కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, ఎస్సీ అభివృద్ధి అధికారి జయపాల్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, జెడ్పీటీసీలు కె.నగేష్, బీరుమల్లయ్య, అనురాధ, ఎంపీపీ నరాల నిర్మల, వివిధ సంఘాల ప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.



భువనగిరిటౌన్ : పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న గూడూరు నారాయణ రెడ్డి



భువనగిరిటౌన్ : నివాళులర్పిస్తున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



యాదగిరిగుట్ట : పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు



భూదాన్‌పోచంపల్లి : పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి



మోత్కూరు : పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మందుల సామేల్, తదితరులు

బీజేపీ ఆధ్వర్యంలో..

బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ సుర్వి లావణ్య, కౌన్సిలర్ జనగాం కవితనర్సింహాచారి పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో..

జిల్లా గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్, లైబ్రేరియన్ టి.మధుసూదన్‌రెడ్డి, రుకోధర్, యాదగిరి, కావ్యశ్రీ, శ్రీను, స్వామి, లక్ష్మమ్మ, ఉన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి, రాసాల మల్లేష్, రాంపల్లి కృష్ణ, అనురాధదేవి, శ్రీధర్ ఉన్నారు. ఒకేషనల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ జరిగిన కార్యక్రమంలో ఇండస్ట్రియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ అలివేలు జనార్దన్, మేనేజర్ రామకృష్ణ, విజయ, ప్రశాంతి, అర్చన పాల్గొన్నారు. అదేవిధంగా బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షులు భాసాని మహేందర్, ఉప్పల జహంగీర్, సరిత, సంతోష, కృష్ణ, జహంగీర్ తదితరులు ఉన్నారు.

జ్యోతిరావ్ పూలే సేవలు మరువలేనివి

యాదగిరిగుట్ట: బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం మహాత్మా జ్యోతిరావ్ పూలే చేసిన సేవలు మరువలేనివని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాము లు అన్నారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం జ్యోతిరావ్ పూలే జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు క్లోం కృష్ణ, జిల్లా జానకీరాములు, పేరబోయిన మహేందర్, గోపగాని రాజు, నర్సమ్మ, చందునాయక్, సందీప్, రమేష్, పద్మ, నర్సింహ, కుమార్ పాల్గొన్నారు.

పూలే ఆశయసాధనకు కృషి చేయాలి

రామన్నపేట: మహాత్మాజ్యోతిరావ్ పూలే ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ అన్నారు. మండలవ్యాప్తంగా జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు పిట్ట కృష్ణారెడ్డి, ముత్యాల సుజాత, ఎండీఓ గాదె జలేందర్‌రెడ్డి, ట్రాన్స్‌కో ఎడీఈ నరేష్‌కుమార్‌రెడ్డి, ఏఈ జోగుల నర్సింహ, కంచి రవికుమార్, రాములు, సిలువేరు అనిల్‌కుమార్, మొగులయ్య, శ్రీనివాస్‌గౌడ్, శివక్రిష్ణ, సురేష్, అశోక్, జమీరొద్దిన్, శ్రీనివాస్, కక్కిరేణి విజయ్, దుర్గయ్య, యాదగిరి, హన్మంత్ పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావ్ పూలే బాలికల గురుకుల పాఠశాలతో పాటు చామాపూర్ గ్రామపంచాయతీ వద్ద మంగళవారం మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జ్యోతి, సర్పంచ్ గంగపురం గీత, అరుణ, నవనీత, గీత, వీణా, వాణి, భాగ్యలక్ష్మి, శైలజ ఉన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన పూలే జయంతి వేడుకలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, ఎంపీడీఓ బి. యాదగిరి, నాయకులు తండ శ్రీశైలం, పాపయ్య పాల్గొన్నారు.

బీబీనగర్: మండల కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మహాత్మాజ్యోతిరావు పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గోళి పింగళ్‌రెడ్డి, రామాంజనేయులు, శ్రీను, అచ్చయ్యగౌడ్, అశోక్, సురేష్‌గౌడ్, జంగయ్యగౌడ్, పరంకుశం, సందీప్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం:మండలవ్యాప్తంగా మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సరిత జ్యోతిరావ్ పూలే చిత్ర పటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీఓ మాలిన్ని శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సమీపంలో ఉన్న పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు సుదగాని హరిశంకర్‌గౌడ్, నియోజకవర్గ కన్వీనర్ చిరిగె శ్రీనివాస్, బడుగు జహంగీర్, సముద్రాల శ్రీనివాస్, తునికి దశరథ, పలిపలుపు మహేష్, సముద్రాల కల్పన, అయిలి సందీప్ పాల్గొన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీఓ జ్ఞానప్రకాష్, ఎంపీఓ సలీం, జహంగీర్, రాజు, శ్రీనివాస్, మల్లేషం, సంపత్, మల్లేషం, నాగరాజు పాల్గొన్నారు.

వలిగొండ : మండలవ్యాప్తంగా మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ నూతి రమేష్, ఎంపీడీఓ గీతా రెడ్డి, తహసీల్దార్ గణేష్ నాయక్, సర్పంచ్ బొల్ల లలితా శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, ఎంపీడీఓ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మార్వో శోభన్‌బాబు, ఎంపీఓ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గుండాల: మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో, బండకొత్తపల్లి గ్రామంలో నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు దార సైదులు, గోపాల్ దాస్ భిక్షమమ్మ, ఎంపీడీఓ జి.శ్రీనివాసులు, ఎంపీఓ జనార్దన్‌రెడ్డి, సీడబ్ల్యూసీ మెంబర్ కునగల్ల మల్లేష్, రాములు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ కేంద్రంలో మంగళవారం బహుజన ప్రజాశక్తి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి, బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్, కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి, సామల మల్లారెడ్డి, చింతకింది రమేష్, చిక్క కృష్ణ, ముసునూరి యాదగిరి పాల్గొన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలతమల్లారెడ్డి, వైస్‌ఎంపీపీ పాక వెంకటేష్, ఎంపీడీఓ బాలశంకర్ పాల్గొన్నారు.

మోత్కూరు : మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం నర్సింహ, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు అవిశెట్టి అవిలుమల్లు డిమాండ్ చేశారు. మంగళవారం పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ గనగాని నర్సింహ, రాజు, రామచంద్రు, శ్రీనివాస్, కూరాకుల వెంకన్న, అంజయ్య, వారాల యాదగిరి పాల్గొన్నారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయంతో పాటు వివిధ పార్టీలు, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో వేర్వేరుగా పూలే జయంతిని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామేల్, మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి, వైస్ చైర్మన్ బి.వెంకటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ యాకూబ్‌రెడ్డి, కమిషనర్ శ్రీకాంత్, కౌన్సిలర్లు వనం స్వామి, కుమారస్వామి, కల్యాణ్‌చక్రవర్తి, మర్రి అనిల్, రాంప్రసాద్, నర్సయ్య, హన్మంతు, ఎల్లయ్య, బొల్లు యాదగిరి, నర్సింహ, రాములు, మెతుకు అంజయ్య, సోమయ్య, రాజు, గౌరు శ్రీనివాస్, నరేష్, రామచంద్రు, వెంకన్న, మలిపెద్ది మల్లారెడ్డి, నిమ్మల శ్రీనివాస్, అంజయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, తిరుమలేష్, శ్రీను, నగేష్ పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ బాలమణి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ జ్ఞాన ప్రకాష్, సర్పంచులు, ఎంపీటీసీలు, అశోక్ గౌడ్, లక్ష్మణ్, మహేందర్ గౌడ్, ఉపేందర్, జశ్వంత్, మార్క శివ, సిద్దులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, కమిషనర్ భాస్కర్‌రెడ్డి, రాజీవ్ స్మారక భవనంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, అంబేద్కర్ భవనంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బోయ లింగస్వామిలు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి, ఆలె నాగరాజు, ఎండీ.బాబాషరీఫ్, సుర్వి నర్సింహా గౌడ్, బోయ దేవేందర్, బాలకృష్ణ, భాస్కర్, నర్సింహా గౌడ్, దేవేందర్, ఖయ్యూం, అచ్చయ్య, వెంకటేష్, శంకర్ పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం : మండల వ్యాప్తంగా మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు కలమ్మ, యాదయ్య, జైపాల్‌రెడ్డి, నర్సింహ, వీరమళ్ల కార్తీక్, లక్ష్మణ్, సిలివేరు అంజయ్య, ఏపూరి సతీష్, రమేష్, వెంకటేష్, రవి, కృష్ణకుమార్, వెంకటాచారి పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పూలే జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సుశీలరవీందర్‌నాయక్, ఎంపీడీఓ ఉమాదేవి, ఎంపీటీసీలు శ్రీనివాస్, గిద్దె కరుణాకర్, మోహన్‌బాబునాయక్, సంతోషభాస్కర్‌రెడ్డి, రవీందర్‌నాయక్, శ్రీశైలం పాల్గొన్నారు.



చౌటుప్పల్ : మహాత్మా జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



ఆలేరురూరల్ : పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



రామన్నపేటలో..



సంస్థాన్‌నారాయణపురంలో..



రాజాపేటలో..



యాదగిరిగుట్ట రూరల్: ఎంపీడీఓ కార్యాలయంలో..



బొమ్మలరామారంలో..



వలిగొండ : ఎంపీడీఓ కార్యాలయంలో..

గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి



మాట్లాడుతున్న ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండల పరిధిలోని పరిశ్రమల యజమానులు సీఎస్‌ఆర్ ఫండ్‌ను ఇవ్వాలని, లేని పక్షంలో పరిశ్రమలను మూసివేస్తామని హెచ్చరించారు. గ్రామ పంచాయతీల్లో కరెంట్ ఖర్చును తగ్గించుకోవడానికి సోలార్ లైట్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆయా గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక మల్లేశ్, ఎంపీడీఓ బాలశంకర్, ఎంపీఓ మాజీద్, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షుడు సామ రవీందర్‌రెడ్డి, బత్తుల మాధవిశ్రీశైలం గౌడ్, ఆయా శాఖల ఏఈలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మోత్కూరు : కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ కాప రవికుమార్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్‌లో నిర్వహించిన బీజేపీ స్వశక్తికరణ, శక్తి కేంద్రాల ఇన్‌చార్జుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో రైల్వే బోర్డు మెంబర్ కొణతం నాగార్జున్‌రెడ్డి, గౌరు శ్రీనివాస్, దొంతి నరసింహారెడ్డి, బయ్యని రాజు, మనోహర్, మరాటి అంజయ్య, వెంకన్న, యాదగిరి, సోమయ్య, నరేష్, చేకూరి మల్లేష్, మురారిశెట్టి అనిల్, సోమయ్య, మోహన్‌రెడ్డి, సందీప్, సుధాకర్‌రెడ్డి, సతీష్, రాము యాదవ్, కొండల్, నర్సింగ్, మహేష్, ప్రకాష్, ప్రశాంత్, రాము, టంగుటూరి వెంకన్న, శ్రీను పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి



సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

రాజాపేట : ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని ఎంపీపీ గోపగాని బాలమణి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎంపీపీ, వైస్ ఎంపీపీ, 5గురు ఎంపీటీసీలు, 5గురు సర్పంచులు మాత్రమే హాజరయ్యారు. సభాదృష్టికి తీసుకొచ్చిన సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని.. సమావేశానికి హాజరైన అధికారులు తమ ప్రగతి నివేదికలు చదువుతున్నారే తప్పా ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని పలువురు ప్రజాప్రతినిధులు ఆరోపించారు. ఈ సమావేశంలో వైఎస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ జ్ఞానప్రకాష్ ప్రజాప్రతినిధులు దాచపల్లి రాజు, బొడ్డుల మౌనిక, ఎర్రోల భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు రాజకీయంగా ఎదగాలి

రాజాపేట : మహిళలు రాజకీయంగా ఎదగాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు సూదగాని హరిశంకర్ గౌడ్, వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, పడాల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళల సమస్యలపై చర్చించి పలు తీర్మాణాలు చేశారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్ గౌడ్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కస్తూరి మాధురి, ఎంపీటీసీ రాజు, నాయకులు నర్సింగరావు, లక్ష్మణ్, స్వర్ణలత పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు



చౌటుప్పల్ : విజయసంకేతం చూపుతున్న విద్యార్థినులు

రామన్నపేట : ఈ నెల 3న మొదలైన పదో తరగతి పరీక్షలు మంగళవారం ప్రశాంతంగా ముగిశాయి. పరీక్ష కేంద్రాలను కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ దీపక్‌తివారి, డీఈఓ కె.నారాయణరెడ్డిలు తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద తహసీల్దార్ వి.ఆంజనేయులు 144 సెక్షన్‌ను విధించి పర్యవేక్షించారు. ఎస్‌ఐ లక్ష్మయ్య ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహిచారు. పరీక్షలు ముగిసిన అనంతరం విద్యార్థులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హాస్టల్ విద్యార్థులు తమ వస్తు సామగ్రిని సర్దుకుని స్వగృహాలకు వెళ్లారు.

చౌటుప్పల్ : పదో తరగతి వార్షిక పరీక్షలు మంగళవారం ముగిశాయి. ఈనెల 03న ప్రారంభమైన పరీక్షలు ప్రశాంతంగా పరీక్షలు ముగియడంతో విద్యార్థులు పరీక్షా కేంద్రాల వద్ద కేరింతలు కొట్టారు. విద్యార్థులు ఒకరికొకరు వీడ్కోలు చెప్పుకున్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మహాత్మా జ్యోతిరావుపూలే బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్షలు మంగళవారంతో ముగిశాయి. పరీక్షలకు 258 మందికి 258మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు సిద్ధం

– నేడు లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ

ఆత్మకూరు(ఎం): మండలకేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు పంపిణీకి సిద్ధమయ్యాయి. మండల కేంద్రంలో 100 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఇందులో 48 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. ఇటీవల లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మొత్తం 165మంది దరఖాస్తు చేసుకోగా గ్రామ సభ నిర్వహించి 48 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. బుధవారం ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయనున్నారు. సొంతింటి కల ఎట్టకేలకు నెరవేరబోతుండడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



పంపిణీకి సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు

బూడిద భిక్షమయ్య గౌడ్‌కు మంత్రి జగదీశ్ రెడ్డి పరామర్శ



బూడిద భిక్షమయ్య గౌడ్‌ను పరామర్శిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

ఆత్మకూరు(ఎం): ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ తల్లి బూడిద సత్తమ్మ ఈ నెల 3న మృతి చెందింది. మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మంగళవారం మండలంలోని పారుపల్లి గ్రామంలో భిక్షమయ్య గౌడ్‌ను కలిసి పరామర్శించారు. బూడిద సత్తమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు లగ్గాని రమేష్ గౌడ్, నాయకులు మందడి రామకృష్ణారెడ్డి, కాంబోజు భాను, పంజాల వెంకటేషం, కోరె భిక్షపతి, నాతి రాజుపలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పారుపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించనున్న మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ మాతృమూర్తి దశదిన కర్మలో పాల్గొనేందుకు పలువురు మంత్రులు రానున్నట్లు మంగళవారం స్థానిక నాయకులు తెలిపారు.

సంక్షిప్త సమాచారం

పలువురికి ఆర్థికసాయం

మోత్కూరు : మండలంలోని దాచారం గ్రామంలో మృతి చెందిన బాల్య అవిలయ్య కుటుంబాన్ని మంగళవారం కర్నె జ్యోతి వీరేశం పరామర్శించారు. రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంగపండ్ల ధనమ్మ, మల్లయ్య, మాజీ ఉప సర్పంచ్ కప్పల లింగయ్య, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : భువనేశ్వర్‌లో నిర్వహించనున్న జాతీయస్థాయి హాకీ పోటీలకు పట్టణ కేంద్రంలోని కేజీబీవీలోని పదవ తరగతి విద్యార్థినులు వైశాలి, శివాణిలు ఎంపికయ్యారు. విద్యార్థుల రవాణా ఖర్చుల కోసం పాలకూర్ల శివయ్య స్మారక ఫౌండేషన్ చైర్మన్ పాలకూర్ల మురళి మంగళవారం ఒక్కో విద్యార్థినికి రూ.3వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేకాధికారి కె.భవాని, పీఈటీ పీ.అనిత, ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

'బలగం' ప్రదర్శన

మోత్కూరు : మండలంలోని అనాజిపురం, పాలడుగు, మున్సిపల్ పరిధిలోని కొండాపురం గ్రామాల్లో సోమవారం రాత్రి బలగం సినిమాను ప్రదర్శించారు. అనాజీపురంలో జెడ్పీటీసీ గోరుపల్లి శారదసంతోష్‌రెడ్డి, సర్పంచ్ ఉప్పల లక్ష్మమ్మ, పాలడుగులో సర్పంచ్ మరిపల్లి యాదయ్య, కొండాపురంలో కౌన్సిలర్ దబ్బెటి విజయరమేష్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

మోత్కూరు : ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఆయన వెంట సీపీఎం నాయకులు వెండి యాదగిరి, పిట్టల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

'టీ సేవ్' పోస్టర్ ఆవిష్కరణ

భువనగిరిటౌన్ : వైఎస్సార్‌టీపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న టీ సేవ్ కార్యక్రమానికి సంబంధించి పోస్టర్‌ను మంగళవారం వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అతహర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షుడు సుర్వి వెంకటేష్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షకీల్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రమేష్, పట్టణ అధ్యక్షుడు సాయినివాస్, నాయకులు శ్రీనివాస్, నర్సింహ, నవీన్, నేహాల్, ముజాహిద్, ఆమెర్ ఉన్నారు.

ఈద్గాల వద్ద ఏర్పాట్లు చేయాలి

భువనగిరిటౌన్ : రంజాన్ పండుగను పురస్కరించుకుని పట్టణంలోని ఈద్గాల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని కోరుతూ ఈద్గా ముతవల్లి మహ్మద్ అజీజ్ హుస్సేన్ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈద్గాల వద్ద పారిశుద్ధ్య పనులు, తాగునీరు, టెంట్, గ్రీన్‌మ్యాట్స్ వేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లీం మైనార్టీ నాయకులు ఎక్బల్‌చౌదరీ పలువురు నాయకులు ఉన్నారు.

కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం

భూదాన్‌పోచంపల్లి : కార్యకర్తలే కాంగ్రెస్‌పార్టీకి బలమని కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ నాయకుడు తడక వెంకటేశం అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్, రేవనపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కోర్‌కమిటీ కన్వీనర్ భారత లవకుమార్, నాయకులు పాక మల్లేశ్, మర్రి నర్సింహా రెడ్డి, బండారు ప్రకాశ్‌రెడ్డి, కౌన్సిలర్లు భోగ భానుమతివిష్ణు, మోటె రజితరాజు, మెరుగు శశికళ, ఏర్వ నీలమ్మ పాల్గొన్నారు.